


# కెరటం న్యూస్




Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక :186 | బుధవారం 09 జులై 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695

## సకాలంలో ఎరువులు సరఫరా చేయండి

### జేపీ నడ్డాను కోరిన సీఎం



**న్యూస్ డెస్క్, 08 జూలై (కెరటం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అవసరాలకు కేటాయించిన యూరియా ను సకాలంలో సరఫరా చేయాలని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డా కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## వారి ట్రాప్‌లో పడొద్దు..

### అధికార ప్రతినిధులకు టీ.బీజేపీ చీఫ్ సూచన



**న్యూస్ డెస్క్, 08 జూలై (కెరటం న్యూస్):** అధికార ప్రతినిధుల పనితీరుపై హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు సమీక్షా సమావేశం నిర్వహించారు. వివిధ అంశాలపై వారికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్షాల ట్రాప్‌లో పడొద్దని సూచించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఆరోపణలకు ధీటుగా కౌంటర్ ఇవ్వాలని చెప్పారు. ప్రధాని మోడీ చేస్తున్న అభివృద్ధి పనులకు ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను కూడా ప్రజల ముందు పెట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా ఆరు గ్యారంటీలపై ప్రజల్లోనే అధికార పార్ట నేతలను నిలదీయాలని అన్నారు.



## రేవంత్‌కు రచ్చ చేయడం తెలుసు..

## చర్చ చేయడం రాదు

- సవాల్ విసిరి తప్పించుకున్నవెందుకు?
- మంత్రులు వచ్చినా చర్చకు సిద్ధం
- అసెంబ్లీకైనా వస్తం..కానీ మైక్ కట్ చేయద్దు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**న్యూస్ డెస్క్, 08 జూలై (కెరటం న్యూస్):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రచ్చ చేయటమే తెలుసు.. చర్చ చేయటం రాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు విమర్శించారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌కి రావాలని తాను సవాల్ చేస్తే రేవంత్‌రెడ్డి ఎందుకు రాలేదని ప్రశ్నించారు. రైతులపై చర్చకు సీఎం రేవంత్‌రెడ్డి కోసం తాను సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో వేచి చూస్తున్నానని స్పష్టం చేశారు. తనతో చర్చకు రాకుండా.. రేవంత్‌రెడ్డి ఢిల్లీకి పారిపోయారనిసెటైర్లు గుప్పించారు. తాను చెప్పినట్లుగానే చర్చకు వచ్చానని.. రేవంత్‌రెడ్డి ఎక్కడంటూ మాజీ మంత్రి కేటీఆర్ నిలదీశారు. ఈ క్రమంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో కేటీఆర్.. సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పరార్ అంటూ బీఆర్ఎస్ శ్రేణులు నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా మీడియాతో మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ముక్కు నేలకు రాసి కేసీఆర్‌కు క్షమాపణ చెప్పాలని అన్నారు. చర్చకు వచ్చే సత్తా లేనప్పుడు.. రేవంత్‌రెడ్డి మరోసారి సవాల్ చేయొద్దని హితవు పలికారు. రేవంత్‌రెడ్డి ఢిల్లీ వెళ్లింది యూరియా బస్తాల కోసం కాదని చెప్పుకొచ్చారు. ఏ బస్తాలు మోసి రేవంత్ ముఖ్యమంత్రి పదవి కాపాడుకుంటున్నారో అందరికీ తెలుసునని విమర్శించారు. ఏ బేసిన్ ఎక్కడుందో కూడా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తెలియదని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి హయాంలో నీళ్లు ఆంధ్రకు.. నిధులు ఢిల్లీకి.. నియామకాలు రేవంత్ తొత్తులకు అని షాకింగ్ కామెంట్స్ చేశారు.

## సీఎంను గోకుడెందుకు..?

## తన్నిపిచ్చుకోవడమెందుకు.?



**న్యూస్ డెస్క్, 08 జూలై (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సీఎంతో చర్చించే స్థాయి కేటీఆర్ కు లేదన్నారు. కేటీఆర్ ఒక్క బూతు మాట మాట్లాడితే సీఎం పది తిట్లు తిడతారని అన్నారు. సీఎంను గోకడమెందుకు..?తన్నిపిచ్చుకోవడమెందుకని ప్రశ్నించారు జగ్గారెడ్డి. కేటీఆర్ చిన్నపిల్లల మాదిరి మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. కేటీఆర్ ఇష్టం వచ్చినట్లు తిడితే పడేవారు ఎవరూ లేరన్నారు. కేటీఆర్ ఒకటి అంటే పది మాటలంటామని ఇందులో కాంప్రమైజ్ అయ్యే పరిస్థితే లేదన్నారు జగ్గారెడ్డి.

## ఆ పని చేసి డమ్మీ కాదని నిరూపించుకొండి

### బీజేపీ స్టేట్ చీఫ్ పై హాట్ కామెంట్స్ చేసిన ఎమ్మెల్యే రాజా సింగ్



**న్యూస్ డెస్క్, 08 జూలై (కెరటం న్యూస్):** బీజేపీ స్టేట్ చీఫ్‌గా వచ్చిన మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు మంచి అడ్వకేట్ అని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ హాట్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణులు డమ్మీ.. డమ్మీ అని అందరన్నారని గుర్తుకు చేశారు. అప్పుడు తాను డమ్మీని కాదు డాడీని అన్న రామచందర్ రావుకు ఒక మాట చెప్పాలనుకుంటున్నా.. అని ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. డమ్మీ కాదని నిరూపించుకునే అవకాశం వచ్చిందన్నారు.

## ఆరోగ్య తెలంగాణే

### ప్రభుత్వ లక్ష్యం : మంత్రి పొన్నం



**న్యూస్ డెస్క్, 08 జూలై (కెరటం న్యూస్):** ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బంజారాహిల్స్ కొమురం భీం భవన్ లో జీహెచ్ఎంసీ శానిటేషన్ సిబ్బందికి మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో మంత్రి ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్య శిబిరంలో అధునాతన యంత్రాలు , సిబ్బందికి ఇచ్చే మందులు తదితర వాటిని పరిశీలించారు.

## వేంరెడ్డి Vs నల్లపురెడ్డి

### నెల్లూరు జిల్లాలో హీట్‌గా మారిన రాజకీయం



**న్యూస్ డెస్క్, 08 జూలై (కెరటం న్యూస్):** నెల్లూరు జిల్లాలో రాజకీయం ఒక్కసారిగా హీటెక్కింది. వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై చేసిన వ్యాఖ్యలతో వేంరెడ్డి వర్సెస్ నల్లపురెడ్డిగా పాలిటిక్స్ మారాయి. ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా మహిళలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేశారు. టీడీపీ మహిళ నేతలు ప్రసన్నకుమార్ రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## తప్పుడు ప్రచారం చేస్తే నాశనం తప్పదు కేటీఆర్..!



**న్యూస్ డెస్క్, 08 జూలై (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ నేత కేటీఆర్ పై మంత్రి సీతక్క మండిపడ్డారు. మంగళవారం ములుగు పట్టణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తనిపై తప్పుడు ప్రచారం చేస్తూ, వ్యక్తిగత దాడులకు దిగితే కేటీఆర్ నాశనం తప్పదని హెచ్చరించారు. " మీ చెల్లి నీ మీద దుమ్మెత్తి పోస్తుంది.. ఆమె పరిస్థితిని గమనించు కేటీఆర్!" అంటూ ఆమె ఫైర్ అయ్యారు. చిల్లర రాజకీయాల నుంచి బయటపడాలని హితవు పలికిన సీతక్క, "నువ్వు నిర్వహించిన పంచాయతీరాజ్ శాఖకు నేను మంత్రిగా వచ్చిన తరువాత భయపడుతున్నావ్. నేను ఎలాంటి కుల, కుటుంబ, అధికార పటిష్టత లేకుండా ప్రజల మద్దతుతో నిలబడ్డాను," అని వ్యాఖ్యానించారు.

## ఆ నీటిని తెలంగాణ వాళ్లు కూడా వాడుకోవచ్చు: ఏపీ సీఎం చంద్రబాబు సూచన



## బీసీ బిల్లు ఆమోదించకపోతే రైల్ రోకో తప్పదు

- బీసీ రిజర్వేషన్ల బిల్లు జారీ చేయాలి
- రాహుల్ గాంధీ తన మాటలు అమలులో పెట్టాలి
- కాంగ్రెస్ కరప్షన్ మోడల్, బీసీ గణనపై కేంద్రం సమాధానం ఇవ్వాలి - ఎమ్మెల్సీ కవిత





## తెలంగాణ రైజింగ్..

- లక్ష కోట్ల రూపాయలతో సంక్షేమ పథకాలు
- 9 రోజుల్లో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు జమ
- డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాల పంపిణీ జూలై 12 నుంచి
- నిరుద్యోగుల కోసం రూ.8,000 కోట్లు 'రాజీవ్ యువ వికాసం'
- 90 లక్షల కుటుంబాలకు సంక్షేమ పథకాల మేలు
- ఇందిరమ్మ పాలన దేశానికి మార్గదర్శిగా నిలుస్తుంది
- ప్రజల సంక్షేమం కోసం రోజూ 18 గంటలపాటు కేబినెట్ శ్రమ : డిప్యూటీ సీఎం భట్టి
- పేదవాడి సొంత ఇంటి కల సహకారం చేయడం కోసం ఇందిరమ్మ పథకం అమలు చేస్తున్నాం
- భూ సమస్యలు పరిష్కారానికి నూతన రెవెన్యూ చట్టం అమలు - రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

### దేశానికి ఆదర్శంగా ఇందిరమ్మ సంక్షేమ పాలన :భట్టి

**న్యూస్ డెస్క్, 08 జూలై (కెరటం న్యూస్):** రాష్ట్రంలో ప్రతి కుటుంబం క్షేమంగా, సంతోషంగా ఉండేలా లక్ష కోట్లకు పైగా పెట్టుబడితో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. కేసముద్రంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. దేశంలో ప్రజల గురించి ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్‌మేనని పేర్కొన్నారు. "రైతు భరోసా" కింద కేవలం తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. ఈ నెల 12 నుంచి డ్వాక్రా మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా వడ్డీ లేని రుణాల పంపిణీని ఉత్సవంలా నిర్వహిస్తామని వెల్లడించారు.

అంతేగాక, నిరుద్యోగ యువత కోసం రూ. 8 వేల కోట్లతో "రాజీవ్ యువ వికాసం" కార్యక్రమాన్ని కూడా ఉత్సవంలా ప్రారంభిస్తామన్నారు. ప్రజల హక్కులను కాపాడే ఏకైక పార్టీ కాంగ్రెస్‌మేనని, చేయి గుర్తును గుండెల్లో పెట్టుకొని ప్రజా ప్రభుత్వాన్ని రక్షించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని క్యాబినెట్ రోజుకు 18 గంటలపాటు విరామం లేకుండా ప్రజల సంక్షేమం కోసం శ్రమిస్తోందని వివరించారు. రూపాయి రూపాయిని సద్వినియోగం చేస్తూ ప్రజల కోసం ఖర్చు చేస్తోందని తెలిపారు.

కెరటం న్యూస్

బుధవారం 09 జులై 2025

# తెలంగాణ రైజింగ్..

రాష్ట్రంలో 112 లక్షల కుటుంబాలుండగా, వాటిలో 90 లక్షలకుపైగా కుటుంబాలకు కనీసం ఒక సంక్షేమ పథకం ద్వారా మేలు జరుగుతోందని వెల్లడించారు. "తెలంగాణ రైజింగ్" ను దేశం మొత్తం గమనిస్తున్నదని, తెలంగాణ మోడల్‌ను ఇతర రాష్ట్రాలు కూడా అనుసరించాలనుకునే స్థాయికి రాష్ట్రాన్ని తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. రైతులకు రైతు భరోసా, రుణమాఫీ, విద్యార్థులకు రెసిడెన్షియల్ పాఠశాలలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, వృద్ధులకు చేయూత పథకం కింద పెన్షన్లు, అన్నదాతలకు సన్న బియ్యం, గ్యాస్ సిలిండర్ రూ.500కే, 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ కింద ఉచిత వైద్యం వంటి అనేక పథకాలపై ఆయన వివరించారు.

ఉపాధి హామీ, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, యువతకు స్వయం ఉపాధి అవకాశాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీ లేని రుణాలు.. ఇలా పుట్టిన బిడ్డ నుంచి వృద్ధుడివరకు ప్రతీ ఒక్కరికీ ఏదో ఒక పథకం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నదన్నారు. ప్రజల్ని గుండెల్లో పెట్టుకొని శ్రేయస్సు కోసం పని చేస్తున్న ప్రజా ప్రభుత్వం ఇదేనన్నారు.

వేం నరేందర్ రెడ్డి వ్యాఖ్యలు:

ఈ సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, సంక్షేమ పథకాలతో పాటు వేల కోట్ల అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతోందని, దేశంలోని ఇతర రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోందని చెప్పారు. కేసముద్రాన్ని మున్సిపాలిటీగా మారుస్తున్న ఘనత ఈ ప్రభుత్వానిదేనని తెలిపారు.

# బీసీ బిల్లు ఆమోదించకపోతే రైల్ రోకో తప్పదు

## : ఎమ్మెల్సీ కవిత

**న్యూస్ డెస్క్, 08 జూలై (కెరటం న్యూస్):** రాజ్యాంగంలోని ఆర్టికల్ 243డి ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించే అవకాశం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని దీని ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. ఈ జీవో జారీ చేసేలా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫోన్ చేసి సూచించాలని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ రాజ్యాంగం ప్రతిని పట్టుకుని దేశమంతటా తిరుగుతున్నారని అదే రాజ్యాంగంలో ఆర్టికల్ 243 డి ప్రస్తావన ఉందని కవిత గుర్తు చేశారు. దీని గురించి రాహుల్ గాంధీకి తెలిస్తే వెంటనే తెలంగాణ ప్రభుత్వం జీవో ఇచ్చేలా రేవంత్ రెడ్డికి చెప్పాలన్నారు. ఇవాళ ఢిల్లీలోని కాన్స్టిట్యూట్ క్లబ్ లో మీడియాతో మాట్లాడిన కవిత.. రాహుల్ గాంధీ దేశమంతటా కులగణనపై మాట్లాడుతూ తెలంగాణ మోడల్ అని చెబుతున్నారు. కానీ ఇది తెలంగాణ మోడల్ కాదని కాంగ్రెస్ కరప్షన్ మోడల్ అని కవిత విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్ల దగ్గరికి వస్తోందన్నారు. అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెడితే కాంగ్రెస్ ప్రభుత్వానికి అన్ని పార్టీల మద్దతు లభించింది. ఈ బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉందన్నారు. 2011 యూపీఏ ప్రభుత్వం జనగణన నిర్వహిస్తే ఆ లెక్కలు ఎటుపోయాయో ఎక్కడున్నాయో ఇప్పటి వరకు ఎవరికి తెలియదన్నారు. 2014 లో యూపీఏ ప్రభుత్వం దిగిపోగానే రాహుల్ గాంధీకి ఓబీసీల మీద ఎక్కడ లేని ప్రేమ పుట్టుకువచ్చిందని అప్పటి నుంచి తాము అధికారంలోకి వస్తే బీసీల లెక్కలు తీస్తామంటూ రాహుల్ గాంధీ చెబుతూ వస్తున్నారన్నారు. 2014 తర్వాత కాంగ్రెస్ పార్టీ కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వాలను ఏర్పాటు చేశాయని తమిళనాడు, బిహార్ లో పొత్తులో భాగంగా ప్రభుత్వాలను ఏర్పాటు చేసింది. బీసీ గణన చేస్తామని కర్ణాటకలో 2015లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు ఆ లెక్కలు ఎక్కడున్నాయో ఎవరికి చెప్పడం లేదన్నారు. బిహార్ లో కూడా జనగణన చేపట్టి ఆ వివరాలు డీఫ్రిజ్ లో ఉంచారని విమర్శించారు.

బీజేపీని ఓబీసీలు క్షమించరు:

బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ తో పాటు బీజేపీ కూడా దోషియేనని కవిత ఆరోపించారు. తెలంగాణ అసెంబ్లీ ఆమోదించి పంపిన బిల్లులను కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం లేదన్నారు. తాను ఓబీసీనని చెప్పుకునే ప్రధాని నరేంద్ర మోడీకి ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించే అవకాశం దక్కిందని తెలంగాణ పంపిన బిల్లును ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. తమిళనాడులు ఉన్నట్లుగా రిజర్వేషన్ సీలింగ్ పై మినహాయింపు తెలంగాణలోనూ ఇవ్వాలని కోరారు. తెలంగాణ ఓబీసీలు ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్మువైపు చూస్తున్నారని, మాకు అధికారంలో వాటా దక్కబోతున్నదని వారంతా ఆశతో ఉన్నారన్నారు. గత ఎన్నికల్లో తెలంగాణలో తాము అధికారంలోకి వస్తే ఓబీసీ వ్యక్తిని సీఎం చేస్తామని బీజేపీ ప్రకటించిందని ప్రస్తుతం సీఎం ముచ్చట చాలా దూరం ఉందని కానీ ఇప్పుడు పంచాయతీ ఎన్నికల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించే అవకాశం దక్కిందని ఇది చేసి చూపించాలన్నారు. అప్పుడు బీజేపీని తెలంగాణ ఓబీసీలు విశ్వసిస్తారన్నారు. రాష్ట్రం పంపిన బిల్లును కేవలం ఆమోదించి పంపించాల్సిన మాత్రమే ఉన్నా తప్పించుకోవాలని చూస్తే మాత్రం తెలంగాణ బీసీ బిడ్డలు క్షమించరన్నారు. కచ్చితంగా బీజేపీకి గుణపాఠం చెప్తారన్నారు.

నిర్ణయం తీసుకోకుంటే రైల్ రోకో తప్పదు:

తామంతా తెలంగాణ బిడ్డలం అని మాకు ఉద్యమాలు కొత్త కాదని కవిత చెప్పారు. జులై 17న రైల్ రోకో నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ఎల్లుండి జరగబోయే తెలంగాణ కేబినెట్ లో బీసీ బిల్లుపై జీవో రాకపోయినా, కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లును అమోదించి వెనక్కి పంపకపోయినా రైళ్లను కదలనిచ్చేది లేదని హెచ్చరించారు. ఓబీసీలకు రిజర్వేషన్లుకల్పించాలని కాంగ్రెస్,బీజేపీలకు విజ్ఞప్తి చేసేందుకే తాము హైదరాబాద్ నుంచి ఢిల్లీ వచ్చామన్నారు.

# రేవంత్‌కు రచ్చ చేయడం తెలుసు.. చర్చ చేయడం రాదు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రచ్చ చేయటమే తెలుసు.. చర్చ చేయటం రాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు విమర్శించారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌కి రావాలని తాను సవాల్ చేస్తే రేవంత్‌రెడ్డి ఎందుకు రాలేదని ప్రశ్నించారు. రైతులపై చర్చకు సీఎం రేవంత్‌రెడ్డి కోసం తాను సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో వేచి చూస్తున్నానని స్పష్టం చేశారు. తనతో చర్చకు రాకుండా.. రేవంత్‌రెడ్డి ఢిల్లీకి పారిపోయారనిసెటైర్లు గుప్పించారు. తాను చెప్పినట్లుగానే చర్చకు వచ్చానని.. రేవంత్‌రెడ్డి ఎక్కడంటూ మాజీ మంత్రి కేటీఆర్ నిలదీశారు. ఈ క్రమంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో కేటీఆర్.. సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పరార్ అంటూ బీఆర్ఎస్ శ్రేణులు నినాదాలు చేశారు.



ఈ సందర్భంగా మీడియాతో మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ముక్కు నేలకు రాసి కేసీఆర్‌కు క్షమాపణ చెప్పాలని అన్నారు. చర్చకు వచ్చే సత్తా లేనప్పుడు.. రేవంత్‌రెడ్డి మరోసారి సవాల్ చేయొద్దని హితవు పలికారు. రేవంత్‌రెడ్డి ఢిల్లీ వెళ్లింది యూరియా బస్తాల కోసం కాదని చెప్పుకొచ్చారు. ఏ బస్తాలు మోసి రేవంత్ ముఖ్యమంత్రి పదవి కాపాడుకుంటున్నారో అందరికీ తెలుసునని విమర్శించారు. ఏ బేసిన్ ఎక్కడుందో కూడా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తెలియదని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి హయాంలో నీళు ఆంధ్రకు.. నిధులు ఢిల్లీకి.. నియామకాలు రేవంత్ తొత్తులకు అని షాకింగ్ కామెంట్స్ చేశారు. రేవంత్‌రెడ్డి గురువు చంద్రబాబు కోసం తెలంగాణ నీళ్లను ఆంధ్రకు పంపుతున్నారని ఆరోపించారు మాజీ మంత్రి కేటీఆర్.

నాలుగు రోజులు మోసాలు చేసి రేవంత్ తప్పించుకోవచ్చు... కానీ ప్రజలు క్షమించరని మాజీ మంత్రి కేటీఆర్ హెచ్చరించారు. సవాల్ విసిరి మాట తప్పటం సీఎం రేవంత్‌రెడ్డికి అలవాటేనని సెటైర్లు గుప్పించారు. 2018లో కొండగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని మాట తప్పారని ఎద్దేవా చేశారు. తనతో చర్చకు మంత్రులను అయినా పంపుతారనుకున్నానని కానీ వారు కూడా రాలేదని విమర్శించారు. ప్రజా సమస్యలపై మళ్లీ ఎప్పుడైనా చర్చకు పిలిచినా రేవంత్‌రెడ్డితో మాట్లాడటానికి తాను సిద్ధమేనని ఛాలెంజ్ చేశారు. ప్లేస్, టైం రేవంత్‌రెడ్డి డిసైడ్ చేయాలని సవాల్ విసిరారు. సీఎం రేవంత్‌రెడ్డి స్థాయికి తాము చాలని... కేసీఆర్ అవసరం లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలు ఇస్తామని అన్నారని... బాండ్ పేపర్లు కూడా రాసి ఇచ్చారని.. వాటిని ఎందుకు పూర్తిగా ఇవ్వడం లేదని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు.

# సీఎంను గోకుడెందుకు..? తన్నిపిచ్చుకోవడమెందుకు.?

## : జగ్గారెడ్డి

మంగళవారం గాంధీభవన్ లో మాట్లాడిన జగ్గారెడ్డి.. ఈ మధ్య కేటీఆర్ తెలంగాణలో ఉండటం లేదు. నెలకోసారి విదేశాలకు వెళ్తున్నారు. నెలకు 20 రోజులు కేటీఆర్ విదేశాల్లోనే గడుపుతున్నారు. తెలంగాణ అభివృద్ధి కేటీఆర్ కు బహుశా తెల్వదు. రాష్ట్ర హక్కులను కాపాడేందుకే రేవంత్ ఢిల్లీకి వెళ్తున్నారు. పదేండ్లు పాలించిన కేసీఆర్ ఏనాడైనా కేంద్రం దగ్గరకు వెళ్లారా?. కేటీఆర్ తీరు చిన్న పిల్లల మాదిరి ఉంది. మీరు మాట్లాడేదాన్ని బట్టే మా తీరు ఉంటుంది. సీఎంతో చర్చించే స్థాయి కేటీఆర్ కు లేదు. సీఎంను గోకుడెందుకు..తన్నిపిచ్చుకోవడం ఎందుకు .?. కేటీఆర్ సర్పంచ్ గా గెలిచారా? జడ్పీటీసీగా గెలాచారా?. కేటీఆర్ కు డక్కాముక్కీలు ఎలా తెలుస్తయ్. వాళ్ల నాన్న సీటు ఇస్తే డైరెక్ట్ ఎమ్మెల్యే అయ్యాడు. మేం ఎన్నో వ్యయప్రయాసలతో రాజకీయ నేతలం అయ్యాం. అనుభవంతో కూడిన రాజకీయం మాది. మా అనుభవం ముందు కేటీఆర్ జీరో. మమ్మల్ని విమర్శించే నైతిక హక్కు కేటీఆర్ కు లేదు. కేటీఆర్ ఒకటి అంటే మే పది మాటలంటాం. గాడిదలంటే పడేవాళ్లు ఎవరూ లేరిక్కడ. ఐదేళ్లు పాలించాలని ప్రజలు మాకు అవకాశం కల్పించారు. ప్రజాపాలన అందించాలనేదే మా లక్ష్యం. మీరు ఒక్క తిట్టుతిడితే సీఎం పది బూతులు తిడతాడు. ఇందులో కాంప్రమైజ్ అయ్యేదే లేదు . కేటీఆర్ కవిత దెబ్బలకు తట్టుకోలేకపోతున్నారు. 18 నెలలుగా అధికారం లేకపోయేసరికి కేటీఆర్ ఒడ్డున పడ్డ చేపలా కొట్టుకుంటుండు అని అన్నారు.

# ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి పొన్నం

అనంతరం జీహెచ్ ఎంసీ శానిటేషన్ సిబ్బందికి వ్యక్తిగత పరికరాల కిట్స్ అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ గద్వాల విజయ లక్ష్మీ, జీహెచ్ ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన తో కలిసి మాట్లాడుతూ.. స్వచ్ఛ నగరాల్లో హైదరాబాద్ రాజధాని దేశంలో నంబర్ -1 ఉండడానికి ఇక్కడ శానిటేషన్ సిబ్బంది కృషి అభినందనీయమన్నారు. కార్మికులు హైదరాబాద్ మహానగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దుతున్నారని అభినందించారు.

కార్మికుల ఆరోగ్యాన్ని కాపాడడంతోపాటు వేతనాలు పెంచే అంశంపై దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు. 'ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయి.. మీ పట్ల సానుకూలంగా ఉన్నాం.'అని చెప్పారు. హైదరాబాద్ లో స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కొన్ని స్లమ్స్ డెవలప్ చేస్తూ అక్కడ నిర్మాణాలు చేపట్టి శానిటేషన్ కార్మికులకు ఇవ్వాలని ప్రణాళికలు చేస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ కి పెట్టుబడులు వస్తున్నాయంటే శానిటేషన్ వర్కర్లు అద్దం లెక్క హైదరాబాద్ ను ప్రపంచానికి చూపెడుతున్నారని అభినందించారు.

'అర్హులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం, ఊర్లలో సన్న వడ్ల కి 500 బోనస్ ఇస్తున్నాం, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణం అందిస్తున్నాం' అని మంత్రి వివరించారు. అనంతరం మేయర్ గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ.. శానిటేషన్ సిబ్బంది తరచుగా ఆరోగ్య సమస్యలకు గురి కాకుండా జాగ్రత్తలు పాటిస్తూ ప్రభుత్వం అందజేసిన కిట్స్ ను తప్పక సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వర్షాకాలం కావడంతో వ్యాధులు ప్రబలకుండా ముందు నుంచే జాగ్రత్తలు పాటించాలని క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం కావడంతో శానిటేషన్ సిబ్బంది నిరంతరం ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ తమ ఆరోగ్యం కాపాడుకోవాలన్నారు.

మొదటిసారిగా బంజారాహిల్స్ పరిధిలోని 450 మంది శానిటేషన్ సిబ్బందికి పలు రకాల వైద్య విభాగాలు ఏర్పాటు చేసి మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించామని తెలిపారు. జిహెచ్ఎంసి పరిధిలో పనిచేస్తున్న ఫ్రంట్ లైన్ వర్కర్లు ప్రభుత్వం అందజేసిన కిట్స్ లను తప్పక సవినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య స్టాల్స్ లలో కంటి, పంటి, ఆర్థో, టి. బి, లేప్రసి, బి.పి, షుగర్, గైనిక్, బెస్ట్ క్యాన్సర్ వంటి టెస్టులు శానిటేషన్ వర్కర్లకు వైద్యులు చేపట్టి వైద్య సేవలను అందించారు.

# వేంరెడ్డి Vs నల్లపురెడ్డి

## నెల్లూరు జిల్లాలో హీట్‌గా మారిన రాజకీయం

**న్యూస్ డెస్క్, 08 జూలై (కెరటం న్యూస్):** నెల్లూరు జిల్లాలో రాజకీయం ఒక్కసారిగా హీటెక్కింది. వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై చేసిన వ్యాఖ్యలతో వేంరెడ్డి వర్సెస్ నల్లపురెడ్డిగా పాలిటిక్స్ మారాయి. ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా మహిళలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేశారు. టీడీపీ మహిళ నేతలు ప్రసన్నకుమార్ రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రసన్నకుమార్ రెడ్డిని కోవూరు నియోజకవర్గంలో అడుగుపెట్టనివ్వమని టీడీపీ శ్రేణులు హెచ్చరించగా.. తమను ఎవరూ ఆపుతారో చూస్తామంటూ వైసీపీ నేతలు అంటుండటంతో నెల్లూరు జిల్లా పాలిటిక్స్ హాట్ హాట్‌గా మారాయి.

అసలేం జరిగిందంటే..?


కోవురూ ఎమ్మెల్యే వేంరెడ్డి ప్రశాంతి రెడ్డిపై ప్రసన్న కుమార్ రెడ్డి వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. ప్రశాంతిరెడ్డి వల్ల ఆమె భర్త ప్రభాకర్ రెడ్డికి ప్రాణహాని ఉందని, ఆయన నిద్రలోనే చనిపోతాడని లేదా ఎక్కడో ఒకచోట లేపేస్తారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రభాకర్ రెడ్డి ఒక పిచ్చోడని.. ఆయనను బ్లాక్ మెయిల్ చేసి ప్రశాంతి పెళ్లి చేసుకుందని హాట్ కామెంట్స్ చేశారు. "ప్రభాకర్ రెడ్డికి ఒకటే చెబుతున్నా.. నీ దగ్గర రూ. వేల కోట్ల ఆస్తులున్నాయ్.. జాగ్రత్తగా ఉండాలి. ఇప్పటికే నిన్ను చంపడానికి రెండు సిట్టింగ్లు అయ్యాయని నా దగ్గర సమాచారం ఉంది" అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ప్రభాకర్ రెడ్డి ఎవరూ దొరకనట్టు ఆమెను పెళ్లి చేసుకున్నారని.. ఆయన కోరితే ఓ కన్నెపిల్లను తెచ్చి తానే పెళ్లి చేసేవాడినంటూ ప్రసన్నకుమార్ చేసిన కామెంట్స్ వివాదానికి ఆజ్యం పోశాయి.

తీవ్రంగా ఖండించిన మహిళా లోకం:

నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలను మహిళలు తీవ్రంగా ఖండించారు. ఆయన వ్యాఖ్యలకు నిరసనగా నెల్లూరు జిల్లా కోవూరులో ఆందోళనలు ఉధృతమయ్యాయి. వేలాది మంది మహిళలు రోడ్డెక్కి ప్రసన్నకుమార్ రెడ్డిని నియోజకవర్గంలో అడుగు పెట్టనీయమని ధ్వజమెత్తారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన వ్యక్తి ఒక మహిళా ఎమ్మెల్యేపై ఇలా అసభ్యకరంగా మాట్లాడటం దారుణమని మండిపడ్డారు. టీడీపీ మహిళా నేతలు కోవూరు పీఎస్‌లో ప్రసన్నకుమార్ రెడ్డిపై ఫిర్యాదు చేశారు. ప్రశాంతిరెడ్డికి బహిరంగ క్షమాపణ చెప్పిన తర్వాతే ప్రసన్నకుమార్ రెడ్డి నియోజకవర్గానికి రావాలని నినాదాలు చేశారు.

# ఆ నీటిని తెలంగాణ వాళ్లు కూడా వాడుకోవచ్చు

## : ఏపీ సీఎం చంద్రబాబు సూచన



**న్యూస్ డెస్క్, 08 జూలై (కెరటం న్యూస్):** బనచకర్ల ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం శ్రీశైలం ప్రాజెక్టు ను పరిశీలించి కృష్ణమ్మకు జలహారతి ఇచ్చారు. అనంతరం ప్రాజెక్టు గేట్లు ఎత్తివేసి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాయలసీమను రతనాలసీమ చేయాలన్నదే మా లక్ష్యమన్నారు. ఈ ప్రాంతంలో కరువు లేకుండా చేసే బాధ్యత తమదే అని హామీ ఇచ్చారు. రిజర్వాయర్లు ఆధునిక దేవాలయాలు అని అన్నారు. 2019లో టీడీపీ గెలిచి ఉంటే.. ఇప్పటికే పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేది అని అన్నారు.గత పాలనలో సీమ ప్రాజెక్టుల కోసం రూ.2 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని గుర్తుచేశారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత హంద్రీనీవా పనులు వేగవంతం చేశామని చెప్పారు. సాగునీటిలో పేటెంట్ కచ్చితంగా టీడీపీ, ఎన్డీఏ ప్రభుత్వానిదే అని అన్నారు. సముద్రంలోకి వెళ్లే నీటిని వాడుకోవాల్సిన అవసరం ఉంది. గోదావరి వల్లే రాయలసీమకు సాగునీరు వస్తుంది. ప్రస్తుతం కృష్ణా డెల్టాకు గోదావరి ద్వారా నీళ్లు ఇస్తున్నాం. గోదావరి నుంచి 2వేల టీఎంసీలు సముద్రంలోకి వెళుతున్నాయి. అందులో 200 టీఎంసీలు వాడుకున్నా రాయలసీమలోని అనేక ఎకరాలను సాగులోకి తీసుకురావచ్చు. తెలంగాణ కూడా గోదావరి నీటిని వాడుకోవచ్చు అని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు.

# ఆ పని చేసి డమ్మీ కాదని నిరూపించుకోండి

కొత్త బీజేపీ చీఫ్‌కు ఓ పని ఇవ్వాలని అనుకుంటున్నా.. ఓ అడ్వకేట్ బృందం పెట్టి హైకోర్టులో పిటిషన్ వేసి.. ఎట్టి పరిస్థితుల్లో ఫాతిమా కాలేజీని కూల్చేందుకు ప్రయత్నించాలని విజ్ఞప్తి చేశారు. సలకం చెరువులో ఓవైసీ బ్రదర్స్ ఫాతిమా కాలేజీ పెట్టి చెరువుని కబ్జా చేశారని ఆరోపించారు. హైదరాబాద్ పరిధిలో చెరువులను కాపాడడానికి ప్రభుత్వం హైడ్రా తీసుకొచ్చిందని గుర్తుకు చేశారు. అయితే హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఫాతిమా కాలేజీపై ఓ స్టేట్‌మెంట్ ఇచ్చారని అన్నారు.

ఓవైసీ కాలేజీలో ఎంతో మంది పేద విద్యార్థులు చదువుకుంటున్నారని, దాంతో ఎంతో మంది పేదలకు ఉపాధి లభిస్తుందని రంగనాథ్ అన్నట్లు చెప్పారు. ఆయన అది కూలగొట్టాలా? వద్దు? అనే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు. హైడ్రా వచ్చిన తర్వాత ఎంతో మంది పేదల ఇండ్లను కూల్చారు.. దీంతో చాలా మంది పేదలను రోడ్డు పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పుడు మీకు వారి బాధ కనపడలేదా? అని హైడ్రా కమిషనర్‌ను ప్రశ్నించారు. నేడు కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు మంచి దోస్తులు అయ్యాయని, అందుకోసమే ఫాతిమా కాలేజీని కూలగొట్టడం లేదని ఆరోపించారు. ఫాతిమా కాలేజీని ఎట్టి పరిస్థితుల్లో కూల్చాల్సిందేనని, లేదంటే కాలేజీని గవర్న్‌మెంట్ తీసుకోని దాన్ని గవర్న్‌మెంట్ కాలేజీగా మార్చాలని సీఎంకు విజ్ఞప్తి చేశారు.

# తప్పుడు ప్రచారం చేస్తే నాశనం తప్పదు కేటీఆర్..!

తన అన్న కూడా ఉద్యమ సమయంలో ప్రాణాలు కోల్పోయారని, తాను ఎవరినీ అండగా లేకుండానే పోరాటం చేసి ముందుకు వస్తున్నానని పేర్కొన్నారు. ఇక ములుగు అభివృద్ధిని అడ్డుకునేందుకు కేటీఆర్ కుట్రలు చేస్తున్నారని ఆమె ఆరోపించారు. "పక్క నియోజకవర్గాల్లో ఓడిపోయాక ఇక్కడికి వచ్చి డ్రామాలు చేస్తే ప్రజలు నమ్మరని" స్పష్టం చేశారు. పోలీసు వ్యవస్థను విమర్శిస్తూ కేటీఆర్ చేస్తున్న ఆరోపణలు అసత్యమని అన్నారు. లక్ష్మీదేవిపేట, చల్వాయి గ్రామాల్లో యువకులపై పెట్టిన కేసులను గుర్తు చేస్తూ, "వాస్తవంగా నువ్వు ధైర్యవంతుడివైతే చర్చకు సిద్ధమవ్వు" అని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ పాలనపై విమర్శలు గుప్పించిన మంత్రి, "పదేళ్లలో కనీసం వేయి ఇండ్లయినా ములుగులో నిర్మించారా? ఇప్పుడేమి మాట్లాడతారు?" అంటూ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వ్యక్తిగతంగా విమర్శిస్తున్న కేటీఆర్‌కు సంస్కారం లేదని, ప్రజాస్వామ్య పాలన ఎలా ఉంటుందో ములుగులో తాము చూపిస్తున్నామని అన్నారు.

# వారి ట్రాప్‌లో పడొద్దు'.. అధికార ప్రతినిధులకు

## టీ.బీజేపీ చీఫ్ సూచన

**న్యూస్ డెస్క్, 08 జూలై (కెరటం న్యూస్):** అధికార ప్రతినిధుల పనితీరుపై హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు సమీక్షా సమావేశం నిర్వహించారు. వివిధ అంశాలపై వారికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్షాల ట్రాప్‌లో పడొద్దని సూచించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఆరోపణలకు ధీటుగా కౌంటర్ ఇవ్వాలని చెప్పారు. ప్రధాని మోడీ చేస్తున్న అభివృద్ధి పనులకు ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను కూడా ప్రజల ముందు పెట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా ఆరు గ్యారంటీలపై ప్రజల్లోనే అధికార పార్ట నేతలను నిలదీయాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 20 నెలలు కావస్తున్నా ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. నిరుద్యోగులు, రైతులు, మహిళలు అందరినీ కాంగ్రెస్ మోసం చేస్తోందని అన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే బీజేపీతోనే సాధ్యమని చెప్పారు. ప్రస్తుతం ప్రజలు కూడా బీజేపీవైపే చూస్తున్నారని అన్నారు. ఎప్పుడు ఎన్నికలు వస్తే.. అప్పుడు బీజేపీ ప్రభుత్వం రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసుకోవచ్చు అని చెప్పారు.

# సకాలంలో ఎరువులు సరఫరా చేయండి

## : జేపీ నడ్డాను కోరిన సీఎం రేవంత్



**న్యూస్ డెస్క్, 08 జూలై (కెరటం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అవసరాలకు కేటాయించిన యూరియా ను సకాలంలో సరఫరా చేయాలని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డా కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిని ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో రేవంత్ రెడ్డి మంగళవారం కలిశారు. వానా కాలం సీజన్‌కు సంబంధించి ఏప్రిల్-జూన్ నెలల మధ్య 5 లక్షల మెట్రిక్ టన్నులకు గానూ కేవలం 3.07 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేశారని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. రాష్ట్రంలో ప్రాజెక్టులకు నీరు రావడం.. సాగు పనులు జోరుగా సాగుతున్నందున యూరియా సరఫరాలో ఆటంకాలు తలెత్తకుండా చూడాలని కోరారు. జులై నెలకు సంబంధించి 63 వేల మెట్రిక్ టన్నులు దేశీయంగా ఉత్పత్తి అయిన యూరియా, 97 వేల మెట్రిక్ టన్నుల విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న యూరియా రాష్ట్రానికి సరఫరా చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం 29 వేల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే చేశారని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. దేశీయంగా ఉత్పత్తి అవుతున్న యూరియా కోటాను తెలంగాణకు పెంచాలని సీఎం కోరారు. యూరియా సరఫరాకు సంబంధించి రైల్వే శాఖ తగిన రేక్‌లు కేటాయించడం లేదని... వాటి సంఖ్య పెంచాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ క్రీడా సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, కేంద్ర పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

# 'లెక్కలతో సహా వస్తాం.. శాసనసభలో తేల్చుకుందాం'



**న్యూస్ డెస్క్, 08 జూలై (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన సవాళ్లపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఘాటుగా స్పందించారు. తాము చేసిన సవాల్‌కు సిద్ధమేనని, కాకపోతే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ శాసనసభకు వచ్చి చర్చకు సిద్ధంగా కావాలన్నారు. ప్రజల పట్ల ఏ మాత్రం నిబద్ధత ఉన్నా మాజీ సీఎం కేసీఆర్ శాసనసభకు రావాలని, తాము కూడా లెక్కలతో సహా వస్తామని, శాసనసభలోనే తేల్చుకుందామన్నారు మల్లు.

ఈ మేరకు మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ' ఒక పెద్ద మనిషి హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ కి వచ్చి సవాళ్లు చేస్తున్నారు. ముఖ్యమంత్రి చెప్పింది ఏంటి...! నీకు అర్థం అయ్యింది ఏంటి..?, ముఖ్యమంత్రి.. మాజీ ముఖ్యమంత్రిని రమ్మని సవాల్ విసిరితే ఆయన్ను రానివ్వడం లేదు. సీఎం సవాల్ ను జీర్ణించుకోలేక పోతున్నారు. ప్రజలకు వాస్తవాలు తెలవాలి. కేసీఆర్‌ను రమ్మంటే ఆయన్ను రానివ్వకుండా ప్రెస్ క్లబ్ ఎవరో వచ్చి సవాళ్లు చేస్తున్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రిని ప్రెస్‌క్లబ్‌కు రమ్మంటావా?, ముఖ్యమంత్రి రేవంత్.. మాజీ ముఖ్యమంత్రిని చర్చకు రమ్మని స్పష్టంగా చెప్పారు.. ముఖ్యమంత్రికి ఏ బేసిన్ గురించి తెలియదు. మళ్ళీ ఛాలెంజ్ చేస్తున్నా.. గోదావరి.. కృష్ణా జలాలు.. బేసిన్ గురించి.. ప్రజలకు తెలియజేయడానికి చర్చించడానికి సిద్ధం. అసెంబ్లీలో చర్చకు మాజీ ముఖ్యమంత్రి రావాలి' అని మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

కెరటం న్యూస్

బుధవారం 09 జులై 2025

## ఘనంగా కాకతీయ యూనివర్సిటీ స్నాతకోత్సవం

### పాల్గొన్న పాలక మండలి సభ్యులు, త్రివేణి - కృష్ణవేణి విద్యా సంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీశ్




**కొత్తగూడెం, 08 జులై (కెరటం న్యూస్):** కాకతీయ యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవం సోమవారం ఉదయం యూనివర్సిటీ లో ఘనంగా జరిగింది. ఈ స్నాతకోత్సవానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ హాజరయ్యారు. పి హెచ్ డి అవార్డులు పొందిన అభ్యర్థులకు డాక్టరేట్ పట్టాలు, వివిధ కోర్సుల్లో గోల్డ్ మెడల్స్ సాధించిన వారికి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ పాలక మండలి సభ్యులతో సమావేశం అయ్యారు. పాలక మండలి సభ్యులతో గవర్నర్ గ్రూప్ ఫోటో దిగారు. కాకతీయ యూనివర్సిటీ పాలక మండలి సభ్యులుగా ఉన్న కొత్తగూడెం లోని త్రివేణి - కృష్ణవేణి విద్యా సంస్థల డైరెక్టర్, కృష్ణవేణి డిగ్రీ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గొల్లపూడి జగదీశ్ కూడా గవర్నర్ తో పాటు పాల్గొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విద్యా రంగంలో సుధీర్ఘ అనుభవం ఉన్న జగదీశ్ కాకతీయ యూనివర్సిటీ పాలక మండలి సభ్యులుగా ఉంటూ యూనివర్సిటీకి అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వడంలో పాలక మండలి సభ్యులతో పాలు పంచుకుంటున్నారు. సోమవారం నాటి పాలక మండలి సమావేశంలో గవర్నర్ తో పాల్గొనే అవకాశం రావడం పట్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా కు చెందిన పలువురు విద్యాభిమానులు గొల్లపూడి జగదీశ్ కి అభినందనలు తెలియజేశారు. విద్యా రంగంలో తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉండాలనే ఉద్దేశ్యంతోనే తన సలహా సూచనలు ఉంటాయని ఈ సందర్భంగా జగదీశ్ అన్నారు. ఈ స్నాతకోత్సవంలో కాకతీయ యూనివర్సిటీ వీసీ ఆచార్య కె. ప్రతాపరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా త్రివేణి - కృష్ణవేణి విద్యా సంస్థల డైరెక్టర్లు మాచవరపు కోటేశ్వరరావు, గొల్లపూడి వీరేంద్ర చౌదరి, యార్లగడ్డ వెంకటేశ్వరరావు తదితరులు జగదీశ్ కి అభినందనలు తెలియజేశారు. ముమ్ముందు మరిన్నో ఉన్నత పదవులను అలంకరించి విద్యా రంగంలో తన సేవలను ఉపయోగించాలని ఆకాంక్షించారు.



# భద్రాద్రి ఈవో రమాదేవిపై దాడిని ఖండించిన ఉద్యోగుల జేఏసీ

### ఆలయ భూముల ఆక్రమణను అడ్డుకుంటే దాడి చేయడం హేయమైన చర్య

### జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి డిమాండ్

### దాడికి పాల్పడిన వారిపై చర్యలకు డీసీఏ, టీజీటీఏ, టీజీఆర్ఎస్ఏ డిమాండ్

**హైదరాబాద్ బ్యూరో, 08 జులై (కెరటం న్యూస్):** భద్రాద్రి రామాలయ భూములు పురుషోత్తపట్నం (ఏపీ)లో కబ్జాకు గురవుతుండగా అడ్డుకున్న ఈవో రమాదేవిపై జరిగిన దాడిని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్, డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.లచ్చిరెడ్డి తీవ్రంగా ఖండించారు. దాడికి పాల్పడిన నింధితులను గుర్తించి వెంటనే అరెస్టు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈవో రమాదేవిపై జరిగిన దాడిని తెలంగాణ ఉద్యోగులపై జరిగిన దాడేనని డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు వేర్వేరు ప్రకటనలలో రమాదేవిపై మంగళవారం జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామికి చెందిన పురుషోత్తపట్నంలో ఉన్న భూమిలో అనుమతి లేకుండా భవన నిర్మాణ పనులు చేపడుతుండటంతో భద్రాచలం టెంపుల్ సిబ్బంది దాన్ని అడ్డుకునే క్రమంలో ఈవో రమాదేవిపై దాడి జరిగిందన్నారు. ఈదాడిపై ఏపీ ప్రభుత్వం కూడా తీవ్రంగా పరిగణించాలని కోరారు. ఆలయ భూముల పరిరక్షణకు ఏపీ ప్రభుత్వం కూడా చొరవ చూపాలన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో భద్రాద్రి రాముడికి సుమారు 1,300 ఎకరాల భూమి ఉండగా అందులో అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నంలోనే గరిష్ఠంగా 889.5 ఎకరాలు ఉందన్నారు. పురుషోత్తపట్నంలోని ఆలయ భూమి ఎక్కువ భాగంగా ఆక్రమణకు గురైందన్నారు. కోర్టు తీర్పు ప్రకారం ఈ భూమిపై దేవస్థానానికి హక్కులు లభించాయన్నారు. పురుషోత్త పట్నంలోకి ప్రవేశించే మార్గంలో పిల్లర్లతో నిర్మాణ పనులు చేపడుతుండగా ఆలయ సిబ్బంది మంగళవారం అక్కడికి చేరుకున్నారన్నారు. అనుమతి లేకుండా ఇళ్ల నిర్మాణం చేయవద్దని, ఇది పూర్తిగా రాముడి భూమి



అని వివరించారు. కోర్టు తీర్పులతో దేవుడి పేరిట పట్టాదారు పాసు పుస్తకాలు ఉన్నాయని వెల్లడించారు. అయినప్పటికీ ఈవో అభ్యంతరాలు వినకుండా స్థానికులు రమాదేవిపై దాడి చేశారన్నారు.

# వెనుకకు తగ్గని ప్లాంటేషన్ బాధితులు

### ప్లాంటేషన్‌లోనే పోడుదారుల మకాం

### పోడును సందర్శించిన ప్రజాసంఘాలనాయకులు



**కారేపల్లి, 08 జులై (కెరటం న్యూస్):** కారేపల్లి మండలం మాణిక్యారరావుఎర్రబోడు ఊటవాగు సమీపంలోని ప్లాంటేషన్ పోడు నుండి బాధితులు వెనుకకు తగ్గటం లేదు. వారు ప్లాంటేషన్ పోడులోనే మకాం వేసి అధికారుల నిర్ణయం కోసం వేచిచూస్తున్నారు. ప్లాంటేషన్ పోడుపై ఫారెస్టు అధికారులు, ప్రజాప్రతినిధులు మభ్యపుచ్చి రోజులు గడపటం తప్ప ఏమి చేయక పోవటంతో బాధితులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం ప్లాంటేషన్ పోడులో సాగు చేస్తున్న బాధితులను ఫారెస్టు అధికారులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ప్లాంటేషన్ పోడు వద్దకు ఫారెస్టు డివిజనల్ అధికారులు చేరుకోని బాధితులతో చర్చించారు. ప్లాంటేషన్ చుట్టు హక్కుపత్రాలు ఉన్న పోడు ఉందని వాటికి తమ భూములే రికార్డులలో హద్దులుగా ఉన్నాయని ఎఫ్‌డీవో బాధితులు ఆధారాలు చూపారు. ప్లాంటేషన్‌కు కొంత భూమి ఇస్తే తమ సమస్య శాశ్వతంగా తీరుతుందని ఆశిస్తే ఫారెస్టు అధికారులు అసలుకే ఎసరు పేడుతున్నారని ఎఫ్‌డీవో వివరించారు. దీంతో ఎఫ్‌డీవో ఐదు గడువు కోరగా తాము రెండు రోజులు ప్లాంటేషన్‌లో ఏమి సాగు చేయమని తమకు న్యాయం జరగకుంటే ప్లాంటేషన్ పోడులో సాగు చేస్తామని హెచ్చరించారు. రెండు రోజుల వరకు తాము ప్లాంటేషన్ పోడు వద్దనే ఉంటామని ఎలాంటి పనులు చేయమని ఎఫ్‌డీవో తెలిపారు.

**పోడును సందర్శించిన ప్రజాసంఘాల నాయకులు**

ప్లాంటేషన్ పోడు ను ప్రజాసంఘాల నాయకులు మంగళవారం సందర్శించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, నాయకులు కరపటి సీతారాములు, పండగ కొండయ్య, ఐనాల వెంకటేశ్వర్లు, గిరిజన సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి దుగ్గి కృష్ణ, నాయకులు కరపటి లక్ష్మయ్య, ఎఫ్ఆర్‌సీ కమిటీ చైర్మన్ వజ్జా రామారావు లు ప్లాంటేషన్ పోడు వద్దకు చేరుకోని బాధితులతో మాట్లాడారు.తమకు ప్రత్యామ్నాయం పోడు చూపుతామని 2020 సంవత్సరంలో 60 మంది పోడుదారుల నుండి 50 హెక్టార్లు పోడును సేకరించిన ఫారెస్టు



అధికారులు ప్రత్యామ్నాయ పోడు చూపకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాధితులు నాయకులకు వివరించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజాపాలన అంటూ పోడుదారులపై పాత టీఆర్ఎస్ వలె నిర్భాంధాలు విధిస్తుందని విమర్శించారు. పేదల్కైన పోడుదారులకు 5 ఎకరాలకు పోడు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. ఫారెస్టు హామీ ఇచ్చినట్లుగా పోడుదారులకు ప్రత్యామ్నాయ భూమి చూపాలన్నారు. వైరా ఎమ్మెల్యే వెంటనే జోక్యం చేసుకోని ప్లాంటేషన్ పోడుదారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పోడుదారుల పోరాటం న్యాయమైందని వారికి పోడు దక్కేవరు అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో పోడు రైతులు రమేష్, అరుణ, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెకు మద్దతు

### నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి- యుయస్పీసి




ఖమ్మం ఎడ్యుకేషన్, 08 జులై (కెరటం న్యూస్): జాతీయ సార్వత్రిక సమ్మెకు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జిల్లా స్టీరింగ్ కమిటీ మద్దతు తెలియజేసింది. మంగళవారం నాడు జిల్లా స్టీరింగ్ కమిటీ సమావేశం యుటీఎఫ్ భవన్ ఖమ్మం నందు షేక్ రంజాన్, ఏ.వి. నాగేశ్వరరావు, యాదగిరి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి స్టీరింగ్ కమిటీ సభ్యులు పారుపల్లి.నాగేశ్వరరావు,టి. వెంగళరావు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, అధిక ధరలను అరికట్టాలని, కాంట్రాక్టు ,ఔట్సోర్సింగ్ కార్మికులకు, ఉద్యోగులకు కనీస వేతనం చెల్లించాలని, పనిగంటలు తగ్గించాలని కోరుతూ జరుగుతున్న సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని ,నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, అశాస్త్రీయ నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేల్ ఇవ్వాలని కోరారు. ఆదాయ పన్ను స్లాబ్ రేట్లు సవరించాలని, ఇంటి అద్దెను ఆదాయ పన్ను నుండి మినహాయించాలని డిమాండ్ చేశారు. నిత్యావసర వస్తువులను జిఎస్టి నుండి మినహాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుఎస్పిసి స్టీరింగ్ కమిటీ నాయకులు నాగమల్లేశ్వరరావు, వల్లంకొండ.రాంబాబు, కె. వెంకటేశ్వరావు, మల్సూర్, దామోదర్, రామోజీ, జి.వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# శెట్టి అన్నపూర్ణమ్మ మృతి-మాజీ ఎంపీ నామ సంతాపం

**ఖమ్మం బ్యూరో, 08 జులై (కెరటం న్యూస్):** చింతకాని మండలం, రామకృష్ణాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు శెట్టి మోహన్ రావు సతీమణి శెట్టి అన్నపూర్ణ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ సోమవారం కన్నుమూశారు. ఇట్టి విషయం తెలిసిన బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నపూర్ణమ్మ మృతి పట్ల సంతాపం తెలిపారు. అన్నపూర్ణమ్మ మృతి వారి కుటుంబానికి తీరని లోటు అని అన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఈ విషాద సమయంలో వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తున్నానని నామ పేర్కొన్నారు.



# డాక్టర్ జగదీష్ బాబుకు ఘన సన్మానం



**ఖమ్మం టౌన్, 08 జులై (కెరటం న్యూస్):** ఖమ్మం లైన్స్ క్లబ్ చైర్మన్ గా నియమితులైన ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ కే జగదీష్ బాబును ఆయన మిత్రులు ఘనంగా సన్మానించారు. ఈ మేరకు మంగళవారం స్థానిక ఉషోదయ హాస్పిటల్లో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీను, తెలంగాణ బీసీ జేఏసీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పెరుగు వెంకటరమణ యాదవ్, నాయకులు గాదర బాబు, జమ్మి వీరబాబు, గుడిపూడి కృష్ణ, దారా సంజీవ రావు, చెరుకుపల్లి రాజు, నరేంద్ర, దరిపల్లి వీరబాబు ఆయనను ఘనంగా సత్కరించి, శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జగదీష్ బాబు సారథ్యంలో లైన్స్ క్లబ్ సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. సేవా భావం కలిగిన జగదీష్ బాబు ఈ భాధ్యతలు చేపట్టడం వల్ల ఎంతో మందికి మేలు జరుగుతుందన్నారు.



# జాతీయ సార్వత్రిక సమ్మెకు సిపిఐ(ఎం) సంపూర్ణ మద్దతు

### వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం

**వైరా టౌన్, 08 జులై (కెరటం న్యూస్):** నేడు జరిగే దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్మిక సమ్మెకు సిపిఐ(ఎం) (భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు) వైరా డివిజన్ కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. కార్మిక హక్కుల కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ సమ్మె నిర్వహించబడుతోందని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "లేబర్ కోడ్‌ల పేరిట కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఎనిమిది గంటల పనిదినాన్ని 10 గంటలకు పెంచే ప్రయత్నాన్ని మేము వ్యతిరేకిస్తున్నాం. ఇది కార్మికుల శ్రమను దోచుకునే చర్య. అందుకే దేశవ్యాప్తంగా జరిగే ఈ సమ్మెలో కార్మికులు, కర్షకులు, రైతు కూలీలు, అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములై ఈ పోరాటాన్ని విజయవంతం చేయాలి" అని పిలుపునిచ్చారు. పార్టీ , ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గ్రామాల్లో పట్టణాల్లో, పార్టీ ప్రజా సంఘాల శ్రేణులు అందరూ పాల్గొని ప్రజలను సమీకరించి ప్రదర్శన, ఊరేగింపులు, నిరసనలతో సమ్మెను విజయవంతం చేయాలని కోరారు, సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని, కార్మిక హక్కుల పరిరక్షణకు అడ్డుగా ఉన్న విధానాలను వెంటనే ఉపసంహరించాలన్న డిమాండ్‌ను బలంగా వినిపించాల్సిన అవసరం ఉందన్నారు



# పర్యావరణ పరిరక్షణ ఉద్యమంలో మేము సైతం



**హైదరాబాద్ బ్యూరో, 08 జులై (కెరటం న్యూస్):** ప్రపంచ పర్యావరణ సంస్థ చేస్తున్న పర్యావరణ పరిరక్షణ ఉద్యమానికి ట్రస్మ( తెలంగాణ రికగ్నైటెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్) రాష్ట్ర కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. గత 14 సంవత్సరాలుగా ప్రపంచ పర్యావరణ సమస్య వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర డబ్ల్యూ స్కూల్స్ ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ ఏ జోష్ణ రావు ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఇప్పటికే మూడు నుంచి ఐదువేల పైచిలుకు పాఠశాలల్లో ప్రతిరోజు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాన్ని ప్రకృతి మన ఉపాధ్యాయురాలు, ప్రతిజ్ఞ ప్లాస్టిక్ వ్యతిరేక ఉద్యమాన్ని, ప్లాస్టిక్ మూలంగా జరిగా అనర్థాలు వివిధ పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులకు విద్యార్థులకు తల్లిదండ్రులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికి దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా 1000 కి పైగా సదస్సులు ఏర్పాటు చేశారు, ఈరోజు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం మగ్దుం నగర్ జగద్గిరిగుట్ట హైదరాబాద్ ట్రస్మ రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి యాదగిరి అధ్యక్షతన , గత 30 సంవత్సరాలుగా తన ఆధ్వర్యంలో నడుస్తున్న చైతన్య విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను సదస్సును ఏర్పాటు చేసి ప్లాస్టిక్ రహిత జీవన విధానాన్ని రోజు వాళ్ళు తింటున్న ఆహార పదార్థాలలో ప్లాస్టిక్ లేకుండా ఏ విధంగా జీవించాలో విద్యార్థిని విద్యార్థులకు స్పష్టంగా వివరించడం జరిగింది.

ఈ సందర్భంగా భద్ర మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ దైవాన్ని కాపాడడంతో సమానం రోజురోజుకు పెరిగిపోతున్న కాలుష్యం మీద ఇప్పటికైనా విద్యార్థులు ప్రజలు తెలంగాణ ప్రజలు అందరం ఒకసారి కళ్ళు తెలిసి మనకోసం భవిష్య తరాల మనుగడ కోసం పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం తప్ప మరొక మార్గం లేదన్నారు. ఈ సందర్భంగా జోష్ణ రావు మాట్లాడుతూ ప్రకృతి ముందట మనందరం సమానమే ఎంత టెక్నాలజీ అభివృద్ధి సాధించిన ఈరోజు ప్రపంచంలో అనేక దేశాలు యుద్ధాల మూలంగా అనేకమంది అమాయక ప్రజలు విలువైన జీవితాన్ని కోల్పోతున్నారు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఆలోచనతో మనందరం ఈరోజు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ పేరుమీద ప్రకృతికి దూరంగా టెక్నాలజీకి దగ్గరగా జీవిస్తున్నాం దీని మూలంగా పూర్తిగా విద్యార్థి జీవితం ముఖ్యంగా మనిషి తన ఆనందాన్ని తన అస్తిత్వాన్ని మరిచిపోయి జీవిస్తున్నారు. దీని నుంచి మనందరం బయటపడి వారంలో ఒక్కసారైనా ప్రకృతికి దగ్గరగా ప్రకృతితో జీవించాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని ప్రపంచ పర్యావరణ సంస్థ పనిచేస్తుంది అందుకోసం విద్యార్థులు పాఠశాలల యాజమాన్యాలు తల్లిదండ్రులు ప్రకృతి ప్రేమికులు అందరూ కూడా ఈ మహా ఉద్యమానికి వారందరి తోడ్పాటున అందించి ప్రపంచ పర్యావరణ సంస్థ పిలుపులో భాగంగా మొక్కలు నాటుతూ కాలుష్యాన్ని తగ్గిస్తూ మనం తిరిగి ప్రకృతితో జీవించి ప్రకృతి పరిరక్షణ మన అందరి జీవితంలో నిజమైన జీవితం నిజమైన ఆనందం నిజమైన ప్రేమ రోగాలు లేని మనిషి జీవితాన్ని జీవించడమే నిజమైన దేశభక్తి దైవభక్తి అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా శివరాత్రి యాదగిరి గారు మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న ప్రతి పాఠశాల ప్రతి విద్యార్థి ప్రతి ఉపాధ్యాయురాలు ప్రతి వ్యక్తి మన యూనియన్ మా సంస్థ ఆధ్వర్యంలో ఈ మహా సంకల్పానికి భూమి మీద మానవజాతి మనుగడ కోసం జీవవైవిద్య సంరక్షణ కోసం జరుగుతున్న ఈ మహా పోరాటంలో అందరం భాగస్వామ్యం కావాల్సిందిగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొని ప్రతిజ్ఞ చేశారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించండి

**అనుమతులు లేని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి**
**ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలి**
**పాఠశాలల్లో స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయండి**
**పాఠ్యపుస్తకాలు, యూనిఫాం పాఠశాల కేంద్రంగా అమ్మే విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి**
**జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వాల**
**బి వీరభద్రం, డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు**

**కొత్తగూడెం, 08 జులై (కెరటం న్యూస్):** భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (డిఎస్ఎఫ్ఐ), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. డీఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు బి వీరభద్రం, జిల్లా నాయకులు రామ్ చరణ్ డీఈవో తో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని కోరారు. జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీలు ఇవ్వాలని, ప్రైవేటు పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అమ్మితే తగు చర్యలు తీసుకోవాలని, ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు వసూళ్ళు చేస్తే కఠినంగా వ్యవహరించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. అనుమతులు లేకుండా నిర్వహించే ప్రభుత్వ పాఠశాలలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. విద్యాహక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నితీష్, రాము, దక్షిక్, విశ్వ, జవహార్ తదితరులు డీఈవో ను కలిసి వినతిపత్రం అందజేశారు.




# 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాల్సిందే -ఎంపీ రవిచంద్ర



**హైదరాబాద్ బ్యూరో, 08 జులై (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్, మండలిలో బీఆర్ఎస్ పక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రులు గంగుల కమలాకర్,తలసాని శ్రీనివాస్ యాదవ్,వీ.శ్రీనివాస్ గౌడ్, బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద పటేల్,కోతి కిశోర్ గౌడ్, పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యురాలు సుమిత్రా ఆనంద్,జేడ్పీ మాజీ ఛైర్ పర్సన్ తుల ఉమ,బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దూదిమెట్ల బాలరాజు యాదవ్ తదితరులతో కలిసి తెలంగాణ భవన్ లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిపించాలని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కామారెడ్డి బహిరంగ సభలో, ఎన్నికల ప్రచారంలో, మేనిఫెస్టోలో బీసీలకిచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో,విద్యా, ఉద్యోగ రంగాలలో 42శాతం రిజర్వేషన్స్ అమలునకు పార్లమెంట్ ద్వారా చట్టబద్ధత కల్పించాల్సిం దేనని స్పష్టం చేశారు. అప్పటి తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత,ఆ రాష్ట్రానికి చెందిన అన్ని పార్టీల నాయకులు ఐకమత్యంతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి 69శాతం రిజర్వేషన్స్ అమలునకు పార్లమెంట్ ద్వారా చట్టం చేయించుకోవడాన్ని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు. అదే మాదిరిగా తెలంగాణలో కూడా రిజర్వేషన్స్ అమలునకు బాధ్యతగల ప్రతిపక్షంగా తమ పార్టీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటం కొనసాగిస్తుందన్నారు. కాంగ్రెస్ పాలకులు,నాయకత్వంపై మరింత వత్తిడి పెంచుతూనే ఉంటామని చెప్పారు.కాంగ్రెస్ పార్టీకి లోకసభలో 100 మంది సభ్యులు ఉన్నారని, ఇండియా కూటమి ఏంపీలతో కలిసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడిని తీవ్రతరం చేసి బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్యా, ఉద్యోగ రంగాలలో 42% రిజర్వేషన్స్ కోసం పార్లమెంటులో బిల్లు ప్రవేశపెడితే తమ నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు మార్గ నిర్దేశనంలో సంపూర్ణ మద్దతునిస్తామని ఎంపీ వద్దిరాజు చెప్పారు.కాంగ్రెస్ బీసీలకు అన్ని రంగాలలో తీరని అన్యాయం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు మంత్రిమండలిలో కేవలం మూడంటే మూడు పదవులు మాత్రమే ఇవ్వడం తీవ్ర విచారకరమన్నారు. మున్నూరుకాపు, యాదవ, ముస్లిం, లంబాడీ, కురుమ, చాకలి కులాల వారికి మంత్రివర్గంలో చోటివ్వకపోవడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ పాలకులను గట్టిగా నిలదీయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.జనాభా దమాషా ప్రకారం చూస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 12 మంత్రి పదవులు ఇవ్వాల్సి ఉండే అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్, బూటకపు హామీలు, కల్లబొల్లి కబుర్లు చెప్పి అధికారంలోకి వచ్చాక,వాటిని నెరవేర్చలేక "డైవర్షన్ పాలిటిక్స్"చేస్తున్నారని ఎంపీ వద్దిరాజు కాంగ్రెస్ పాలకులపై మండిపడ్డారు.బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలు జరిపించాలని, ఇందుకోసం కాంగ్రెస్ పాలకులు కేంద్ర ప్రభుత్వంపై మరింత వత్తిడి పెంచాలని ఎంపీ రవిచంద్ర డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా, ఉద్యోగ రంగాలలో 42శాతం రిజర్వేషన్స్ సాధించుకునేందుకు ఇదే సరైన సమయమని, ఇందుకు బీసీ కులాల వారందరం కూడా మరింత ఐక్యతతో పోరాడు దామన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించి 80 ఏండ్లు సమీపిస్తున్నా కూడా కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేకపోవడం బాధాకరమని ఎంపీ వద్దిరాజు వ్యాఖ్యానించారు.

# ప్రాథమిక పాఠశాల దాట్లలో పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ విజయవంతం



**దంతాలపల్లి, 08 జూలై (కెరటం న్యూస్):** మండల కేంద్రంలో ని దాట్ల ప్రాథమిక పాఠశాలలో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఉపాధ్యాయులతో కలిపి నిర్వహించడం జరిగింది .ఈ తల్లిదండ్రుల సమావేశంలో విద్యార్థులు వారి యొక్క అభ్యసన సామర్థ్యాలను పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లో ప్రదర్శించడం జరిగింది. అటు తర్వాత నూతనంగా పాఠశాలలో చేరిన విద్యార్థుల తల్లిదండ్రులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించినందుకు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాట్ల ప్రాథమిక పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు చింతల సురేష్ మాట్లాడుతూ పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కి తల్లిదండ్రులు ప్రతినెల మూడో శనివారం విధిగా హాజరుకావాలని, విద్యార్థుల యొక్క ప్రగతిని తల్లిదండ్రులు తెలుసుకోవాలని, ఉపాధ్యాయులకు సలహాలు సూచనలు ఇస్తూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని, ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, ప్రభుత్వం విద్యార్థుల కోసం అనేక సదుపాయాలను కల్పిస్తుందని, గ్రామీణ ప్రాంతంలోని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాల వైపు మొగ్గుచూపి తమ పిల్లలను సర్కారు పాఠశాలలోనే చేర్పించాలని అన్నారు. దాట్ల ప్రాథమిక పాఠశాల సీనియర్ ఉపాధ్యాయురాలు అనిత మాట్లాడుతూ విద్యార్థులందరూ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరుకావాలని, తల్లిదండ్రులు ప్రతిరోజు పిల్లలను పాఠశాలకు పంపించాలని, బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని, నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థి దశలో ఉన్న విద్యార్థులంతా ప్రతిరోజు పాఠశాలకు వచ్చి చక్కటి విద్యను అభ్యసించడం వల్ల వారి భవిష్యత్ బాగుంటుందని, మంచి ఆదర్శవంతమైన పౌరులుగా పాఠశాల వారిని తీర్చిదిద్దుతుందని అన్నారు. దాట్ల ప్రాథమిక పాఠశాల సీనియర్ ఉపాధ్యాయుడు కే రవీందర్ మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో భాగంగా దాట్ల గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించాలని అడిగామని, దాని ఫలితంగా ఈసారి దాట్ల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల నమోదు పెరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు చింతల సురేష్, కే రవీందర్, జి అనిత, కే కవిత,, సిహెచ్ రామచంద్రు, జె అపర్ణ, తల్లిదండ్రులు జంపాల యాకన్న, ఎస్.కె అజీమ్, నరుకుటి లక్ష్మి , శీను, ఉపేందర్, సుమతి, సమ్మక్క, శిరీష, ఉమా రాణి తదితరులు పాల్గొన్నారు.



# శెట్టి అన్నపూర్ణ కు టీఆర్ఎస్ నాయకుల నివాళి

**చింతకాని, 08 జులై (కెరటం న్యూస్):** మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన టీఆర్ఎస్ నాయకులు శెట్టి మోహన్ రావు సతీమణి శెట్టి అన్నపూర్ణ అనతి కాలంలో అనారోగ్యాతో చికిత్స పొందుతూ సోమవారం హైదరాబాద్ లో కన్నుమూశారు. ఆమె భౌతిక కాయాన్ని ఎమ్మెల్సీ తాత మధుసూదన్, జిల్లాపరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, మాజీ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ కొండబాల కోటేశ్వర రావు, టీఆర్ఎస్ లీగల్ సెల్ నాయకులు మాజీ టీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ గుండ్లపల్లి శేషగిరి, మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య టీఆర్ఎస్ నాయకులు నాయకులు వెంకట రామారావు, మనకెన రమేష్, గురిజాల హనుమంత రావు,కురుగుంట్ల రవీంద్ర రెడ్డి, మాజీ సర్పంచ్ కన్నెబోయిన కుటుంబరావు, గ్రామ అధ్యక్షుడు సీనియర్ జర్నలిస్ట్ పిన్నెల్లి శ్రీను, వాకా సీతారామి రెడ్డి, శెట్టి శ్రీకాంత్, సతీష్ సురేష్ తదితరులు సందర్శించి నివాళ్లు అర్పించారు. శోకసముద్రంలో రామకృష్ణపురం అందరితో కలుపుగోలు గా ఉంటూ మంచి మాట్లాడే అన్నపూర్ణ మృతి పట్ల గ్రామ ప్రజలు శోకసమ్ముద్రం లో మునిగి పోయారు. ఆమె మృతిని గ్రామ ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారు, నిన్న మొన్నటి వరకు అందరితో కలిసి ఉన్న ఆమె ఒక్కసారి విగత జీవి కావటం తో బంధువులు, స్నేహితులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు,

అన్నపూర్ణమ్మ కు కన్నీటి వీడ్కోలు



అందరితో కలుపుగోలుగా ఉంటూ సరదాగా గడిపిన ఆమె మృతి పట్ల గ్రామస్తులు పార్టీలకు అతీతంగా కన్నీటి వీడ్కోలు పలికారు. తన ఇంటివద్ద నుండి ప్రారంభమైన అంతిమ యాత్ర డప్పువాయిద్యాల గ్రామ పుర వీధుల్లో గుండా అంతిమ యాత్ర సాగింది. అనంతరం వారి వ్యవసాయ క్షేత్రంలో దహన సంస్కారాలు చేశారు.